DYNAMIC EDITION
# వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 2
బుధవారం, నవంబరు 15, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## గాజుల అలంకరణలో దుర్గమ్మ.. తరలివస్తున్న భక్తులు



విజయవాడ (వాయిస్ టుడే): ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో ప్రతి ఏడాది కార్తీక మాసంలో గాజుల అలంకరణలో అమ్మవారి దర్శనమిస్తుంటారు. ప్రతీఏడు మాదిరిగానే ఈసారి కూడా గాజుల అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారి మూల విరాట్‌తో పాటు, ఆలయ ప్రాంగణమంతా గాజులతో ఆలయ అధికారులు అలంకరించారు. గాజుల అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు.



## తెలంగాణలో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు

హైదరాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గల్లో నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసింది. అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అన్ని పార్టీల నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ప్రజలు ప్రస్తుత సర్కారును మళ్లీ అధికారంలో తెస్తారా.. లేక కొత్త ప్రభుత్వానికి పట్టం కడతార అన్నది తెలియాల్సి ఉంది. ఈ నెల 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.



### కాంగ్రెస్ పార్టీకి మరో బిగ్ షాక్..

## పీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్ రాజీనామా

సంగారెడ్డి (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీ నేతల ఒంటెద్దు పోకడలతో విసిగి చెందిన నాయకులు, కార్యర్తలు ఒక్కొక్కరు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నారు. తాజాగా పీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనతో పాటు పది మంది నాయకులు కూడా పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినా తనకు సరైన గుర్తింపు లభించలేదన్నారు. తాను పార్టీ కోసం పని చేసి అన్ని విధాల నష్టపోయాయని రాజీనామా లేఖలో పేర్కొన్నారు. కార్యకర్తలు, అభిమానుల సూచనమేరకు కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నట్లు అనిల్ కుమార్ పేర్కొన్నారు.




## మూడోసారి సీఎం అయ్యి కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారు

### మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్ (వాయిస్ టుడే): దక్షిణ భారతదేశంలో ఇంతవరకు ఎవరు కూడా ఒక రాష్ట్రానికి వరుసగా మూడోసారి సీఎం కాలేదని, కానీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి మూడోసారి సీఎం అయ్యి చరిత్ర సృష్టిస్తారని మంత్రి హరీశ్‌రావు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో కరువుగానీ, కర్ఫ్యూలుగానీ లేవని, కాబట్టి ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించబోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం నేతృత్వంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ మార్చామని చెప్పారు. నగరానికి గ్రీన్ సిటీ అంతర్జాతీయ అవార్డును కూడా సాధించామని గుర్తుచేశారు. ప్రతిపక్షాలకు ఒక అజెండా లేదని మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ నేతలను అసభ్య పదజాలంలో దూషిస్తున్నారని, అది సభ్యత కాదని మంత్రి హితవుపలికారు. ప్రతిపక్ష నేతలకు ప్రజలు పోలింగ్ బూత్‌లలో బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ బిడ్డ కేసీఆర్‌ను ఓడించడానికి రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలకు రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి గతంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చని చరిత్ర ఉన్నదని విమర్శించారు.

రాష్ట్ర సంపద బాగా పెరిగిందని, అప్పులలో తెలంగాణ రాష్ట్రం కింద నుంచి ఐదో రాష్ట్రంగా ఉన్నదని మంత్రి తెలిపారు. రాష్ట్ర సంపదను ఇంకా పెంచుతామని, ప్రజలకు పంచుతామని మంత్రి చెప్పారు. హైదరాబాద్‌లో మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. కర్ణాటకలో ఇచ్చిన ఐదు హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని మంత్రి ఆరోపించారు. అక్కడ వాళ్లు చెప్పుకుంటున్న 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని, కేవలం 2 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో ప్రాంతీయ పార్టీలదే హవా కొనసాగుతుందని మంత్రి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు.కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం ప్రసవాలు మాత్రమే జరిగేవని, ఇప్పుడు 76 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. మన ఊరు-మన బడి పథకంలో రాష్ట్రంలోని పాఠశాలల రూపురేఖలే మార్చేశామని మంత్రి తెలిపారు. వెయ్యికి పైగా గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.



## ఆ రెండు పార్టీలు చేయని పనులను భారాస పూర్తి చేసింది

### మంత్రి కేటీఆర్

కథలాపూర్ (వాయిస్ టుడే): ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్‌లో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 3 తర్వాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. గతంలో విత్తనాలు, ఎరువుల కోసం లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేవి. కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు. ఎన్నికలు రాగానే సంక్రాంతికి గంగిరెద్దులు వచ్చినట్లు విపక్షాలు వస్తాయి. బీడీ కార్మికులకు పింఛను ఇచ్చిన ఘనత భారాస ప్రభుత్వానిది. ఇంకా కొంతమందికి పింఛను రావాలి. అందరికీ వచ్చేలా చూస్తాం. 65 ఏళ్లలో కాంగ్రెస్, బీజేపీ చేయని పనులను భారాస పూర్తి చేసిందని కేటీఆర్ చెప్పారు.



## టికెట్ రాకున్నా.. పార్టీ గెలుపు కోసం పనిచేస్తా

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ కోసం రెబల్స్‌గా నామినేషన్ చేసిన అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడం చాలా సంతోషమని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తనకు టికెట్ రాలేదని చాలా మంది ఫోన్ చేశారని... తనకు టికెట్ రాకున్నా, పార్టీ గెలుపు కోసం పనిచేస్తానన్నారు. కాంగ్రెస్‌లో మాల మాదిగలు అన్నదమ్ములలా ఉంటామని తెలిపారు.



### కాంగ్రెస్ వస్తే ఆదిలాబాద్ జిల్లాను

## దత్తత తీసుకుంటా

బోథ్ (వాయిస్ టుడే): త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో ఆయన మాట్లాడారు. పార్టీ నష్టపోతుందని తెలిసినా సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను కేసీఆర్ పరామర్శించలేదని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.400 ఉండేది. మోడీ, కేసీఆర్ కలిసి ప్రస్తుతం ఆ ధరను రూ.1200 చేశారు. కేసీఆర్ వల్ల బోథ్‌కు నీళ్లు రాలేదు. ఈ నియోజకవర్గంలో ఒక్కసారి కాంగ్రెస్‌కు ఓటు వేయండి. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బోథ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే బాధ్యతతో పాటు ఆదిలాబాద్ జిల్లాను నేను దత్తత తీసుకుంటానని రేవంత్‌రెడ్డి చెప్పారు.




## జూటా వాగ్దానాలు ఇస్తున్నారు

### దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ రాలేదు

### 10ఏళ్ల పాలనా?.. 50ఏళ్ల పాలనా.. ఆలోచించండి

### బీఆర్ఎస్ ప్రజల కోసమే పుట్టింది

### తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్

నిజామాబాద్ (వాయిస్ టుడే): దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ రాలేదని..జూటా వాగ్దానాలు ఇస్తున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బోధన్‌లో ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడుతూ వేరే దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని తెలిపారు. ఎన్నికలు సర్వ సాధారణమని, మోసపోవద్దన్నారు. పార్టీకి ఒకరు నిలబడతారని, అభ్యర్థుల గురుంచి ఆలోచన చేయాలని అన్నారు. అభ్యర్థుల వెనక ఉండే వారి గురుంచి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పేదల కోసం ఆలోచించిన వారినే గెల్పించాలన్నారు. బీఆర్ఎస్ ప్రజల కోసమే పుట్టిందన్నారు. రాష్ట్రంలో 10 ఏళ్ల పాలనా?... 50 ఏళ్ల పాలనా? ఆలోచించాలన్నారు. సుభిక్షంగా ఉన్న తెలంగాణనుఆంధ్రాలో కలిపిన పాపం కాంగ్రెస్ దే అని విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు తెలంగాణకు కాంగ్రెస్ శత్రువన్నారు. 15 ఏళ్ల పాటు ఏడిపించారని.. ప్రజా పోరాటంతోనే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ చేసింది చూస్తున్నారని తెలిపారు. నిజాం ప్రాజెక్టును కాంగ్రెస్ నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. లక్ష్మి జిల్లా నిజామాబాద్ జిల్లా సమైక్య రాష్ట్రంలో కనుమరుగు అయిందన్నారు. నీళ్ల కోసం గతంలో ధర్నాలు జరిగేవని గుర్తుచేశారు. రాష్ట్రం వచ్చాక నిజాం సాగర్‌కు పూర్వ వైభవం తెచ్చామని అన్నారు. భవిష్యత్‌లో నిజాం సాగర్‌కు డోకా లేదన్నారు. పాత జిల్లాను సాగు నీరు, పంటలతో కళకళలాడిస్తానని తెలిపారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి నీళ్ల శాఖ మంత్రిగా చేసింది ఏమీ లేదని.. ఒక్క పైసా తేలేదన్నారు. ఎమ్మెల్యే షకీల్ 72 కోట్లతో సాగు నీటి రంగాన్ని అభివృద్ధి చేశారని చెప్పుకొచ్చారు. చెక్ డ్యాంలతో భూగర్భ జలాలు అభివృద్ధి చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు.

**షకీల్ గెలిస్తే ధరణి ఉంటది :** "రైతుల కోసం ఆలోచించాను. నీటి తీరువ రద్దు చేసాము. 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతు

- 2వ పేజీలో



### జమ్మూలో ఘోర రోడ్డు ప్రమాదం..

## బస్సు లోయలో పడి 38 మంది మృతి

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లో ఇవాళ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 38 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కిష్త్వర్ నుంచి జమ్మూ కశ్మీర్‌కు 60 మంది ప్రయాణికులతో ఓ బస్సు బయల్దేరింది. బటోట్-కిష్త్వర్ జాతీయ రహదారిపై ట్రుంగల్-అస్సార్ సమీపానికి రాగానే పక్కనే 300 అడుగుల లోతులో ఉన్న లోయలోకి బస్సు ప్రమాదవశాత్తు దూసుకెళ్లింది. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. మృతదేహాలను వెలికితీస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.





# జూటా వాగ్దానాలు ఇస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)



భీమా సదుపాయం కల్పించాం. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు బంధు విన్నామా. ఇక్కడి పాలనతో మహారాష్ట్ర వాళ్ళు కలపమంటున్నరు. రాహుల్ గాంధీ ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటున్నారు. ధరణి తీసివేస్తే రైతు బంధు రాదు. దళారుల రాజ్యం వచ్చే అవకాశం ఉంది. బ్రోకర్ల రాజ్యం కావాలా?.. బీఆర్ఎస్ పాలన కావాలా?. షకీల్ గెలిస్తే ధరణి ఉంటది వేరే వాళ్లు గెలిస్తే బంగాళాఖాతంకి వెళుతుంది. మన చేతులతో మనం నష్టం చేసుకోవద్దు. రేవంత్ 24 గంటల విద్యుత్ వద్దంటున్నారు. మూడు గంటల కాంగ్రెస్ కావాలా?. రైతు బంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారు. రైతు బంధు 16 వేల కి పెరుగుతుంది. జిందగీ మొత్తం నేను కాదు మీరు కొట్లాడాలి. బీఆర్ఎస్ రాకపోతే సంక్షేమ పథకాలు ప్రమాదంలో పడతాయి. గతంలో కరెంటు కష్టాలు విపరీతం. మోడీ రాష్ట్రంలో 24 గంటల కరెంటు లేదు. బీడీ కార్మికులకు పింఛను ఇచ్చింది మన ఒక్క రాష్ట్రమే. బోధన్ ఎమ్మెల్యేగా షకీల్‌ను భారీ మెజార్టీ తో గెలిపించాలి. అల్లా దయతో తెలంగాణ సాధ్యం అయింది. అల్లా దయతో అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి జరిగింది. కాంగ్రెస్ నిర్లక్షంతో మత విద్వేషాలు జరిగాయి. బీఆర్ఎస్ హయాంలో ఒక్క మత ఘర్షణ జరగ లేదు. మైనార్టీ విద్యకు తగిన ప్రాధాన్యం ఇచ్చాము. ప్రజలను తప్పుదోవ పట్టించే పార్టీలను నమ్మి మోసపోవద్దు. అందరం కలిసి పండగ చేసుకుంటాము. బోధన్ అభివృద్ధి నా బాధ్యత” అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు.



# దాడులతో సాధించేదేమీ లేదు

**మధుయాష్కి గౌడ్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారు**

**50వేల మెజార్టీతో మధుయాష్కి గెలుపు ఖాయం**

**విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్**

ఎల్బీనగర్, వాయిస్ టుడే: దాడులతో కాంగ్రెస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని చూడడం మూర?త్వమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేటలోని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటిపై ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ రెడ్డి పోలీసులతో దాడులు చేయించడం సిగ్గుచేటని అన్నారు. సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో రెండు పర్యాయాలు కార్పొరేటర్ గా, హుడా చైర్మన్ గా, రెండు పర్యాయాలు ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా గెలిచి అన్నీ పదవులు అనుభవించిన తర్వాత, అభివృద్ధి పేరుతో అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీలో చేరారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రెండు సార్లు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన మచ్చలేని నాయకుడు మధు యాష్కికి గౌడ్ కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక సుధీర్ రెడ్డి ఇలాంటి దాడులను చేయిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులకు భయపడే ప్రసక్తేలేదని ఆయన స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 50వేల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కిగౌడ్ విజయం సాధిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు ఇరిగి రమేష్, నాయకులు రఘునందన్, బండ సురేందర్ తదితరులు ఉన్నారు.

# మీ ఇంటి బిడ్డగా వస్తున్న ఆశీర్వదించండి...



**బిజెపిని నమ్మితే మోసపోతారు...**
**కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడతారు**

**ఓరుగల్లు తూర్పును అగ్రభాగాన నిలబెడతా.**

**కల్లబొల్లి మాటల కాంగ్రెస్ నమ్మితే మోసపోతారు**

**గెలుపు ఖాయమైంది...మెజారిటీయె తేలాల్సింది**

**ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్.**

(వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో)

వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నన్నపునేని నరేందర్ 13వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు దేశాయిపేట నవయుగ కాలనిలో మొదలైన ప్రచారం డివిజన్ లోని వివిధ కాలనిలలో విస్తృతంగా కొనసాగింది గడప గడపన నరేందర్ కు ఘన స్వాగతం లభించింది,మహిళలు బొట్టు పెట్టి మంగళ హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు,డప్పు చప్పుల్లు,బతుకమ్మలు,అభివృద్ధి ప్లకార్డులతో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిమ్ మసూద్,రాష్ట్ర సరోగసి బోర్డ్ మెంబర్ హరి రమాదేవి,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి,తుమికి రమేశ్ బాబు,

భోగి సువర్ణ సురేష్,వస్కుల బాబు,కావటి కవిత, బస్వరాజు చిన్న కుమార్,మావూరపు గీతా విజయ్ భాస్కర్ రెడ్డి,బిఆర్ఎస్ ఎన్నికల డివిజన్ ఇంచార్జ్ చంద్ర శేఖర్,ప్రముఖ వ్యాపారవేత్త ఖాజా పాషా,డివిజన్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ...

–వరంగల్ తూర్పు నియోజకవర్గాన 4100కోట్లతో గొప్పగా అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది.

–ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వనా వరంగల్ తూర్పున గులాబీ జెండా ఎగరడం ఖాయం –వరంగల్ తూర్పును కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి చేశా...నరేందర్ కు ముందు నరేందర్ కు తర్వాత అభివృద్ధి చూడండి –గత ఎమ్మెల్యేకు ఇక్కడ అభివృద్ధి చేయడం ఎందుకు చేతకాలేదు ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో వారు విఫలమయ్యారు –నిరుపేద బిడ్డగా స్థానికుడిగా ఈ ప్రాంతం పై పట్టున్న వ్యక్తిగా వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెట్టే జిమ్మేదారి నాది –జెండాలు ఎజెండాలు మార్చే వాళ్లను నమ్మొద్దు

–బిజెపిని నమ్మితే మోసపోతారు...కాంగ్రెస్ ను నమ్మితే గోస పడతారు –భవిష్యత్ తరాలు బాగుండాలంటే కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలి... –ఎన్నికల అనంతరం నియోజకవర్గాన నిర్మించిన డబల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు మైనారిటీ బంధు అందిస్తాం – ప్రతి పేద బిడ్డకు లబ్ధి చేకూరే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించారు. –13వ డివిజన్ నుండి భారీ మెజారిటీ లభించడం ఖాయం. అభివృద్ధి చేసిన నన్ను ఆదరించండి ఆశీర్వదించండి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.

# యువతకు టెక్స్ టైల్ పార్క్‌లో ఉపాధి అవకాశాలు

**ఒగ్లాపూర్ గ్రామంలో బి.ఆర్.ఎస్.లో చేరిన యువత**

పరకాల (వాయిస్ టుడే) పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన యువత పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బి.ఆర్.యస్.లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు టెక్స్ టైల్ పార్క్ నందు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని,దేశంలో అతిపెద్ద టెక్స్ టైల్ పార్క్ మన నియోజకవర్గంకు రావడం గర్వకారణమని,ఒంటరి మహిళకు కుట్టు మిషిన్ ద్వారా ఉపాధి అవకాశాలు దక్కుతాయని,యువత అధైర్య పడకూడదని,తెలంగాణ రాష్ట్రంను రాబంధులపాలు కాకుండా చూసుకోవాలని అన్నారు.పార్టీ లో చేరిన వారిలో దామెరా నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాం చరణ్ , మనోజ్ , సాయి తేజ , ధనుష్ , శాఖేల్ పాషా , ఫజల్ పాషా , రణదీర్ , ఫరూక్ పాషా ,అరవింద్ , రాజేష్.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు...



# పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయితీల పూర్తి మద్దతు అరూరికే

**జడ్పిటిసి సింగ్ లాల్ పార్టీని వీడడం వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదు**

**అరూరిని కలిసి మద్దతు ప్రకటించిన ఎస్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు**

వర్ధన్నపేట (వాయిస్ టుడే) : జడ్పిటిసి సింగ్ లాల్ పార్టీ మారడం వల్ల బిఆర్ఎస్ పార్టీకి గాని, ఎమ్మెల్యే అరూరి రమేష్ కి గాని ఎలాంటి నష్టం లేదని పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయితీల ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ రోజు హన్మకొండ ప్రశాంత్ నగర్ల లోని ఎమ్మెల్యే నివాసంలో పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అరూరి రమేష్ ని కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సింగ్ లాల్ పార్టీ వీడడం వల్ల నష్టం కంటే లాభామే ఎక్కువ అని అన్నారు. అరూరి రమేష్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పర్వతగిరి మండల ఎస్టీ నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి లునావత్ కమల పంతులు, వెంకన్న నాయక్, జితేందర్ రెడ్డి, మార్కెట్ డైరక్టర్ యాకంతం, జిల్లా నాయకులు యుగేందర్ రావు,ఎస్టీ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సామాన్య ప్రజలకు సమన్యాయం జరగాలి అంటే బిజెపి రావాలి

**బిజెపి అభ్యర్థి రామారావు పటేల్ ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ సురేష్**

బాసర (వాయిస్ టుడే ప్రతినిధి) బాసర మండలంలోని ఓనీ గ్రామంలో ముధోల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి పవర్ రామారావు పటేల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు టిఆర్ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేకత భావనతో ఉన్నారని కెసిఆర్ ఇచ్చే పెన్షన్ కావాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావాలో మీరే తేల్చుకోవాలని పిలుపునిచ్చారు తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గ్రామాలకు న్యాయం చేస్తానని తెలిపారు ప్రతి కార్యకర్త ముధోల్ గడ్డపై బీజేపీ జెండా ఎగిరే వేయడమే లక్ష్యంగా గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. బాసర్ మండలం కిర్గుల్ బి గ్రామంలో పల్లె పల్లెకు రామన్న పేరిట ప్రచారం. బుధవారం ఎన్నికల్లో భాగంగా బాసర మండలం కిర్గుల్బి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని బాసర్ నుండి కిర్గుల్ బి వరకు బీట్ రోడ్డు వేస్తానని హామీ ఇచ్చారు గ్రామంలో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అలాగే సామాన్య ప్రజలకు సమన్యాయం అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీని ఆదరించాలని. ప్రధాని నరేంద్ర మోడీ గారి పాలనతోనే సాధ్యమని కేంద్ర ప్రభుత్వ పథకాలు సంపూర్ణంగా అమలు అవ్వాలంటే మన రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో ముధోల్ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి పవర్ రామారావు పటేల్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను కేసీఆర్ చదివాడు



ఖమ్మం (వాయిస్ టుడే): తనపై, పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఖమ్మం, అశ్వారావుపేట పర్యటనలల్లో సీఎం కేసీఆర్ మాట్లాడటం హేయమైన చర్య అని.. ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను ఆయన చదివాడని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి , మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. బుధవారం నాడు తుమ్మల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుమ్మల మాట్లాడుతూ.. “తెలంగాణలో జరిగే ఎన్నికలు భారతదేశ భవిష్యత్తు మార్చే ఎన్నికలు. తెలంగాణ అంతటా ఖమ్మం వైపు చూస్తుంది. నాల్గో పిల్లర్ అయినా మీడియా కూడా న్యాయం ధర్మం పక్షాన నిలబడాల్సిన అవసరం ఉంది. మా ఇద్దరి చరిత్ర అంతా మీకు తెలుసు. నాకు కేసీఆర్ చిరకాల మిత్రుడు..పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కొంతకాలం మిత్రుడు.మా పై ఖమ్మంలో విమర్శించారు.. అశ్వారావుపేటలో కూడా కేసీఆర్ మాట్లాడారు. ఆయన మా కంటే తెలివైన వాడు..సాహిత్యం తెలిసినవాడు ఇలా మాట్లాడడం అయన విజ్ఞతకే వదిలేస్తున్నాను. మేం కరకట ధమనులం అయితే మాకోసం మూడు నెలలు కేసీఆర్ ఎందుకు తిరిగారు” అని తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



# పటేల్ రమేష్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరణపై వీడిన సస్పెన్స్..

సూర్యాపేట: సూర్యాపేటలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి పటేల్ రమేష్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరణపై సస్పెన్స్ వీడింది. సూర్యాపేటలో పోటీ నుంచి తప్పుకునేందుకు పటేల్ రమేష్‌రెడ్డి అంగీకారం తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం పిలుపుతో ఎట్టకేలకు ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి బుజ్జగింపులు ఫలించాయి. పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో దాదాపు రెండు గంటలకుపైగా సీనియర్ కాంగ్రెస్ నేతల బుజ్జగింపుల పర్వం కొనసాగింది. ఎలాగైన పటేల్‌ను పోటీ నుంచి తప్పించేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. చివరకు వారి బుజ్జగింపులు ఫలించి పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు రమేష్‌రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఆయన పోటీ నుంచి తప్పుకున్నారు. పటేల్ రమేష్ రెడ్డికి ఎంపీ హామీ లభించినట్లు సమాచారం. స్వయంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడటంతో నామినేషన్ ఉపసంహరణకు పటేల్ బయల్దేరారు. కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తానని పటేల్ రమేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ నేతలు ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారు



ఖమ్మం (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ నేతలకు తెలుసు...అందుకే ఆ పార్టీ నేతలు ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నాడు పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ..“ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఉంది. డబ్బును నమ్ముకొని రాజకీయం చేస్తుంది మీము కాదు.. బీఆర్ఎస్ పార్టీనే. ఎవరు డబ్బును నమ్ముకొని రాజకీయం చేస్తున్నారో తెలంగాణ ప్రజలకు తెలుసు. 72 నుంచి 78 సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది” అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.